
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.9.20.13
www.ijmer.in


# చిల్లరదేవుళ్లు -తెలంగాణ జన జీవన చిత్రీకరణ


**డా.జి. వెంకటలక్ష్మి**
అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ తెలుగు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
ఇబ్రహీంపట్నం


"సాహిత్యంలో ఉద్యమాలు పుట్టాయి

ఉద్యమాలే సాహిత్యాన్ని సృష్టిస్తాయి "

అన్న దాశరథి రంగాచార్య మాటలు అక్షర సత్యాలు. మార్క్సిస్టుగ పోరుబాటలో నడచి, నవ సమాజ నిర్మాణం కోసం రంగాచార్య తాపత్రయ పడ్డాడు.1928 ఆగస్టు 24 న వరంగల్ జిల్లా చినగూడూరులో విద్వాన్ వెంకటాచార్యులు ,వెంకటమ్మ దంపతులకు జన్మించాడు. "చిక్కుల్లోనేమనిషి ఎదుగుతాడు ,ఆపదల్లోనేమనిషి ఉన్నతుడౌయితాడు"-అని చెప్పే రంగాచార్యకి అన్న కృష్ణమాచార్య ప్రేరణ .సంస్కృతం ,తెలుగు ,హిందీ ,ఉర్దూ ,ఇంగ్లీష్ భాషల్లో ఆరుతేరినవాడు .అభ్యుదయ,విప్లవ భావాలుగల ప్రముఖ కవి .తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నాడు .నిజాం ఆంధ్ర మహాసభ ,ఆర్యసమాజ్ లు తెలంగాణ ప్రాంతంలోని నిజాం పరిపాలన దౌష్ట్యాలను ఎదుర్కొన్నతీరుకు ఆకర్షితమై ప్రజా పోరాటాల్లో పాల్గొన్నాడు. "ప్రజా తెలంగాణ రావాలి-రాజకీయ తెలంగాణ వద్దు "-అన్న ఆయనమాటల్లో ప్రజాస్వామ్య తెలంగాణ భావన వ్యక్తమౌతుంది.ప్రజా శ్రేయస్సు ,సమసమాజం ముఖ్య ద్యేయాలుగా గల రంగాచార్య రచనల్లో తెలంగాణ పలుకుబడి ,సంస్కరణతత్వం ,చారిత్రక యధార్థ దృష్టి, మానవతావాదం కనిపిస్తుంది.

1969 లో వచ్చిన "చిల్లరదేవుళ్లు "నాటి ప్రజాజీవనం దర్పణం .తెలంగాణ జన జీవితాన్ని చిత్రించిన తొలి నవల.దీనికి "నిన్నటి యదార్థము -నేటి చరిత్ర "గా దేవులపల్లి

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.9.20.13
www.ijmer.in

రామానుజరావు తొలిపలుకు రాశాడు.ఆకాశవాణి ప్రసారం చేసిన తెలంగాణ మాండలికపు తొలి నవల ,తెలంగాణ మాండలికంలో వచ్చిన తొలి చిత్రం కూడ"చిల్లరదేవుళ్లు ".సినిమా కి సంభాషణలు రంగాచార్యగారే స్వయంగా రాశారు .రంగాచార్య మానవతావాది .కుల, మత,ప్రాంత దేశ సరిహద్దుల మీద నమ్మకం లేని విశాల హృదయశీలి .

"చిల్లర దేవుళ్ళు "1938 కి పూర్వపు తెలంగాణ ప్రజా జీవిత చిత్రీకరణ .తెలంగాణను 1724 నుండి 1948 వరకు ఏడుగురు నిజాం రాజులు పాలించారు .చివరివాడు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ .ఇతనితోనే ఆసఫ్జాహి వంశం అంతరించింది.ఇతడు సమర్థుడు. రాజకీయ ప్రావీణ్యం చాతుర్యం కలిగినవాడు.స్వప్రయోజన పరుడు,దుర్మార్గుడు,దురాశా పరుడు,లోభి, సంకుచితుడు, మత దురహంకారి,మతాన్ని తన రాజకీయ స్వార్ధానికి వాడుకున్న మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ ఇస్లాంని రాజకీయ మతంగా ప్రకటించాడు. "అనల్ మలిక్" అనే నినాదాన్ని ప్రభుత్వ నినాదం చేసాడు .దీని ప్రకారం ముస్లింలు అందరూ ప్రభువులే. "తబ్లిగ్" అనే ఉద్యమాన్ని ప్రభుత్వ పరంగా ప్రారంభించాడు.దీని ప్రకారం హిందువులను ముస్లింల లాగ మతాంతరీకరణం చేస్తారు.ఇందు కోసం ప్రభత్వ పరంగా బడ్జెట్లో కొన్ని నిధులు కూడా కేటాయించారు. బహద్దూర్ ఖాన్ను "తబ్లిగ్" కోసం నియమించారు.నవలలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ రామిరెడ్డి గారితో " వీన్లేమో తురకల్ల కలుస్తారు. వాండ్లేమో తురకల్ల కలుపుతరు. ఇంతెజాములేమో మనం చెయ్యాలె ! మన ముందర్నే జుట్లు, మొలతాళ్లు కోస్తరేమో" అని ఆనాటి నిస్సహాయతను రచయిత చూపించారు.

ఆర్య సమాజ్ శుద్ధి ఉద్యమం వల్ల నరేంద్రజీ తిరిగి ముస్లింలుగా మారిన వారిని హిందువులుగా మార్చాడు.వారి మీద మంత్రాలతో గంగా జలాలను చల్లుతూ కల్లు,

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.20.13
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

సారాయి,మాంసము తినము,తాగము అని ప్రతిజ్ఞ తీసుకొని హిందూ ధర్మ కీ జై అని పలికించాడు.

తెలుగు దేశానికి తలమానికమైన హైదరాబాదులో తెలుగు తనం కనిపించక సారంగపాణికి " తెలుగు తల్లిని సగానికి చీల్చి, బొట్టు, తాళి తీసి, ముసుగు వేసి ఉర్దూ మాట్లాడమని హింసించినట్టు "గా అనిపించింది.మాడపాటి హనుమంత రావు సారంగపాణి తో " రాజ్యం తురుష్కులది, ఉర్దూను అభివృద్ధి పర్చడం వారి లక్ష్యం. అందుకే 3 -10 -1918 న ప్రారంభించిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 4 వ తరగతి మాత్రమే తెలుగు ,7 వ తరగతి దాకా తెలుగు రెండవ భాష .తర్వాతి చదువంతా ఉర్దూలోనే .అందుకే తెలుగువారికి తమ భాషను గుర్తుకు తేవాలనే 1 -9 -1901 లో రెసిడెన్సీ బజార్ లో నాయని వెంకట రంగారావు బహద్దూర్ ,కొమర్రాజు లక్ష్మణరావు ,రావిచెట్టు రంగారావు గార్ల సహకారంతో శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం స్థాపించబడింది"- అని చెప్పారు.

11 -11 -1922 న నిజాం రాష్ట్ర సంఘ సంస్కార మహాసభ లో అల్లంపెల్లి వెంకటరామారావు తెలుగులో ఉపన్యాసం ఇవ్వబోగా మహారాష్ట్రులు చప్పట్లు చరిచి ప్రసంగం ఆపుచేసేట్లు చూశారు.దీనివల్ల తెలుగువారిలో పరస్పర సహానుభూతి కలిగించి ,వారి అభివృద్ధికై ట్రూపుబజార్లో లోని టేకుమాలరంగారావు ఇంట్లో 11 మందితో నిజాం రాష్ట్ర ఆంధ్ర జన సంఘం ఏర్పాటైంది.ఇదికూడా రాజకీయ లక్ష్యం లేకుండా ఏర్పడింది .భాషాపరంగా ఏర్పడింది.

నిజాం రాష్ట్రంలో రాజకీయ దోషులను విచారణ లేకుండా మహబూబ్ నగర్ జిల్లా అమరాబాద్ కొండల ప్రాంతం లోని "మన్ననూర్ "కి పంపేవారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.9.20.13
www.ijmer.in

1923 లో పాఠశాలలు ,వర్తకసంఘాలు ,లఘుపుస్తకాలు ప్రకటించాలనే లక్ష్యంతో హనుమకొండలో "ఆంధ్ర జన కేంద్ర సంఘం "స్థాపన జరిగింది .ఏ సమావేశం జరిగిన ప్రభుత్వ పాలసీలు సంబంధించిన చర్చలు జరపొద్దు .అలాంటివి చేస్తే జరిమానా భరించవలసి వచ్చేది.

"నిర్మాణ రీత్యా "చిల్లరదేవుళ్లు "చాల బలహీనమైన నవల కాని దాంట్లో చిత్రీకరించబడ్డ జీవితం ,వాతావరణం మొదలైన అంశాల వల్ల అది గొప్ప నవలగా నిలిచిపోయింది ."అని హరి పురోషోత్తమరావు అన్నట్లు 1938 ప్రాంతంలోని దొరల గడీలను కళ్ళకు కట్టినట్లు దృశ్య నిరూపణం ఈ నవల చేసింది .దొరలు,కరణాలు,దేశముఖ్లు,పటేళ్లు, మున్సఫ్లు ,అమీన్లు,తహసీల్దార్లు -ఇలా పెద్దలుగా వ్యవహరించే చిల్లరదేవుళ్ళ దౌర్జన్యాలు దీనిద్వారా తెలియవస్తాయి.

నవల ప్రారంభం ఊర్లోని రామారెడ్డి దొర గడి నుండే మొదలౌతుంది .దీనిలోని "ఆడబాప "వనజ ".దొర  గడి ముందు కూర్చున్నపుడు ఊర్లోని ఆడవాళ్లు దొర ముందు నుండి వెళ్లొద్దు .ఇది నియమం.కాని వనజ తల్లి తన పెళ్ళైన కొత్తలో అత్తవారింటికి వెళుతూ ,దొర ముందు నుండి వెళుతుంది .వెంటనే దొర మదర్ సాబ్ ద్వారా  ఆమెను బలవంతంగా గడీకి కి రప్పించుకొని ,ఆడబాపని చేశాడు.ఆమె కూతురు వనజ కూడ ఆడబాపగా మారింది. తన స్థితిని తలచుకొని ఆమె "తిండి పెట్టి పశువులాచాకిరీ చేయుంచుకున్నా సరిపోయేది. తాను వారికి విలాస వస్తువుగా మారానని "బాధ పడుతుంది. ఆడబాప జీవిత దురవస్థను మొదటి సారిగా కళ్ళకు కట్టినట్లు వర్ణించిన నవల చిల్లరదేవుళ్లు .రంగాచార్య చినగూడూరు లో తన ఇంటి పక్కన ఉన్న అమృతపాణి కూతురు వనజ పాత్ర సృష్టికి  కారణం అని తన జీవనయానం లో పేర్కొన్నారు.

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.20.13
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

సర్కారు చింతచెట్లను వేలం వేయకుండా ,వేలంలో ఎవరు పాల్గొనలేదని చెప్పి, వచ్చిన చింతకాయను కొట్టించి ,దొర ,పటేల్ ,కరణం పంచుకొని మిగిలింది బస్తీ కి పంపి అమ్మిస్తాడు దొర .అలాంటి సర్కారు చింతకాయలు కోసిన నేరానికి చాకలి మల్లిగాని కొడుకు పీరిగాన్ని దొర అధికార అహంకారంతో గొడ్డును బాదినట్లు బాది చంపేశాడు .అలా చేసిన అడిగే దిక్కులేదు. నాడు దొర ఏది చేస్తే అదే వేదం.

దొర ఎడ్లబండి మీద ఊరు దాటి వెళితే ఎడ్లు తరుముతుంటే బండి ముందు ఒకరు పరుగెత్తాలి .సామాను పట్టుకొని మరొకడు వెనకాల పరుగెత్తాలి .అది ఒక అధికార చిహ్నం, లాంఛనం .

గడీలో పేర్చే బతుకమ్మలని వర్ణిస్తూ, దాన్ని పేర్చడానికి రకరకాల పూల పేర్లు చెప్పబడ్డాయి. తామరపూలు, చేమంతులు, తంగేడు, పైడి తంగేడు, గునుగు, నువ్వు,రుద్రాక్ష, కట్టాగట్లు గొటిమిడి, కాకర, బీర, గన్నేరు, పొట్లకట్లయి, గుమ్మడి పూలతో మూడు బతుకమ్మలను పేర్చారు . పసుపు కుంకుమలతో ఆడవారు బతుకమ్మకు, గౌరమ్మకు పూజ చేసి, పెసర,గోధుమ, బియ్యం, కొబ్బరి, నువ్వులతో చేసిన చద్దులు గౌరమ్మకు నైవేద్యం పెట్టి మధ్యాహ్నం భోజనాలు చేశారు. సాయంత్రం వేళ మేళ వాద్యగాళ్లతో బతుకమ్మలు బయలుదేరి యేటి వొడ్డున పెట్టి పాటలు పాడుతూ, కోలాటాలు వేస్తూ, వాయినాలు ఇచ్చుకుంటూ చివరికి నీళ్లలో వాలారించారు.

ఆయుధ పూజ గురించి చెప్తూ "దొరచావిడిలో కత్తులు, తుపాకులు పెట్టి వాటికి కంకణాలు కట్టి పూజ చేశారు. పూజ ముగిశాక "ముత్రాస" మేకను పట్టుకొచ్చి చాకలివాడు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf


DOI: http://ijmer.in.doi./2023/12.9.20.13
www.ijmer.in

తెచ్చిన గడ్డి నింపిన గంపలో పడుకోబెట్టి తలను కాళ్లను పట్టుకోగా దొర రామా రెడ్డి కరవాలంతో "జై భద్రకాళి " అంటూ ఒక్క వేటుకు దాన్ని తెగ నరక గానే తుపాకిని పేల్చారు అని వర్ణించబడింది.

ఊరిలో దసరా పండుగ సందర్భంగా దొర గడీ ముందు ఊరేగింపుగా వచ్చిన శ్రీ రామచంద్రమూర్తి ఆగగా కొంత సేపు భజన జరిగింది . దొర దేవుడికి హారతి ,ప్రసాదం ఇచ్చిన తర్వాత దేవుని రథం బాజాలు ,డప్పులు ,కొమ్ములతో సాగి పోయి జమ్మిచెట్టు దగ్గర ఆగిపోయింది . ఈలోగా దొర కరవాలంతో గుర్రమెక్కి అక్కడికి వచ్చి చెట్టుకు ప్రదక్షణం చేయగా, ఉర్లోనివారంతా ఆయనను అనుసరించారు. ఎవరి అంతస్తులకుతగ్గట్టు వారు కూర్చుని శమీపూజ చేయించారు .జమ్మికి కట్టిన చీట్లనుతీసి దొర ముందు తుపాకీ పెడితే, ఆయన తుపాకీ పేల్చాడు . వెంటనే చాలమంది తుపాకులు పేల్చారు.సీమోల్లంఘనం చేసిన స్వామివారిని ఆలయానికి చేర్చి ,పూజ ముగించి ,డప్పులు ,కొమ్ములతో గడీకి చేరిన దొర రామారెడ్డి ఊరి వారందరికీ డబ్బు, బట్టలు ఇచ్చాడు. అనంతరం తాగి ఈ లోకాన్నే మరిచారు.

దొర రామా రెడ్డి చివరకు గొంతు కాన్సర్ తో బాధ పడ్తూ, చావు దెగ్గరికి వొచినప్పుడు "సంపద, అధికారం - ఈ రెండే తనచేత దుష్కృత్యాలు చేయించాయి. వాటి నీడలో తానెన్నో నిండు సంసారాలు కూల్చాడు. అవి మనిషి మనిషి కీ నడుమనిల్చిన అడ్డుగోడలు. వాటివల్ల నే మనిషి తన తోటి వాణ్ణి మనిషి గా గుర్తించలేకపోతున్నాడు. ఆ గోడలు కూల్చాలి". - అని అనుకుంటూనే ఏమి చెయ్యలేని నిస్సహాయత్వం తో చెన్నపట్నం లో చనిపోతాడు.

ఊర్లో ఉన్న కరణం తన తండ్రి ఒక స్థలం లంబాడీలకు చూపించి, అది వాళ్లకు ఇప్పిస్తానని చెప్పి, వారి దగ్గరినుంచి డబ్బులు తీసుకొని వారికి ఆ స్థలం ఇవ్వకుండా


Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.20.13
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

మోసం చేసి కొన్నాళ్లకు చనిపోతాడు. ఆ స్థలం కోసం లంబాడీలు కరణం ఇంటిచుట్టూ ఎంత తిరిగిన ప్రయోజనం లేకపోయింది. కరణం ఆ స్థలాన్ని మూడో కంటికి తెలవకుండా ఊర్లోని నారయ్య అనే వ్యక్తికి అమ్మేస్తాడు. ఈ విషయము తెల్సుకొని, లంబాడీలు అంతా కలిసి కర్రలు పట్టుకొని కరణం ఇంటిపైకి వస్తే, అతను అమీనుకు కొంత డబ్బు ఇచ్చి లంబాడీలకు అన్యాయం చేస్తాడు. వారంతా కరణం పై పగ తీర్చుకోడానికి ఎదురుచూస్తుంటారు. కరణం తన కూతురు తాయారు ఒక దొంగ స్వామి చేతిలో చిక్కి పోగా అతడు పిచ్చి వానిగా అయిపోతాడు. ఇది కనిపెట్టి లంబాడీలు తమకు జరిగిన అన్యాయానికి కసి తో కరణం ని ఊర్లోని బొడ్రాయి దగ్గర ముక్కలు, ముక్కలు గా నరికి చంపారు. ఇలా నవలలో చిల్లర దేవుళ్ళ శ్వాసలు నిల్చి పోయాయి.

ఈ నవలలో హైదరాబాద్ లో ఆనాటి తెలుగు భాష ఎలా ఉండేదో గమనించండి -

నీ పేరేమి

పెంటయ్య

తెలుగు వచ్చా

తోడం తోడం వస్తది

ఇక్కడెవరు తెలుగు మాట్లాడరేం

సర్కార్ ముసలమాన్లది కాదుంది.  తెల్గు ల బాత్ ఛీత్ చేస్తే గైర్ మనిషంకుంటారు. తురకేసంలుంటేనే తోడెం ఇజ్జతుంటది .కాకుంటే కొట్టిచంపుతరు తురకొండ్లు .తురకవాండ్లల్ల ఇత్తెహాదు షానుంటది.పొట్టెగాండ్లు  బీ వచ్చి ఝుగ్దా పెట్టుకుంటరు .ఒక దఫా  ఒక వాఖయా గుజరాయించింది .....ఇలా సాగుతుంది తెలుగు ఉర్దూ సమ్మిళిత సంభాషణ . నవల ఆసాంతం భాష  తెలంగాణ జన జీవన స్రవంతి లో కలిసి మోదుగుపూల సోయగాన్ని విరజిమ్మింది.

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.20.13
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

ఊర్లోని నిమ్న వర్గాల వారిని ముస్లిం మతం లో కలుపుకునే సందర్భాన్ని రచయిత హాస్యాస్పదంగా ఇలా వర్ణించాడు -"మతం మారిన తర్వాత ఖాజీ తాను చెప్పినట్లు అందరూ చెప్పమని అందరిచే నమాజు చదివించాడు -లా ఇలాహి ఇల్లల్లాహి మహ్మదున్ రసూలుల్లాహి అని చెప్పగా విని ఒకరి మొఖాలు ఒకరు చూసుకొని అంతా కలిసి "రాయిలాగా" అన్నారు.అప్పుడు ఖాజీ అలా కాదు ఒక్కొక్కమాట అనండి అన్నారు "రా యిలాగా" అన్నారంతా .అట్లా కాదు "లా ఇలాహి " అన్నాడు ఖాజీ " లాయరప్పా" అన్నారంతా .మొత్తం మీద "లాయి లప్పా,ఇల్లెల్లా మా అమ్మకు రాసురల్లా "అని నమాజు పూర్తి చేశారు.

తలలు బోడులైన తలపులు బోడులౌనా అన్న చందంగా -మతం మారినా మాదిగ తురకోళ్ళు,మాలతురకోళ్ళు అని హిందూమతం లోని కులాల హెచ్చు తగ్గుల్ని నవలలో చూడవచ్చు.

కొన్ని సందర్భాల్లో రచయిత పాత్రల ద్వారా చెప్పించిన నీతిసూక్తులు ,సామెతలు గమనించండి -

"అప్రియస్యతు పథ్యస్య వక్తా శ్రోతాచ దుర్లభం" -వాల్మీకి (హితకరం అయినమాట ఎప్పుడూ తీయగా ఉండదు .)

"హితం మనోహరంభ దుర్లభం వచః "-భారవి (తీయగా లేని మాట చెప్పేవారు ,వినేవారు లభించటం దుర్లభము)

"శుచీనాం శ్రీమాంతాంగేహే యోగ బ్రష్టోభిజాయతే "-(సంపదలు యోగభ్రష్టుడైన వానికి అబ్బుతాయట)

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.20.13
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

"బోడిముండకు దండం పెడితే నావోలె ఉండమని దీవించిందట ".

ఇలా రంగాచార్య తెలంగాణ భాషకు పట్టంకడుతూ నవలలో యదార్థ జనజీవన చిత్రణను అద్భుతంగా చూపించాడు .

ఉపయుక్త గ్రంథ సూచి-

1 . చిల్లర దేవుళ్ళు ,దాశరథి రంగాచార్య ,నవచేతన బుక్ హౌస్ ,ఐదవ ముద్రణ ,2018

2 .జీవన యానం,దాశరథి రంగాచార్య ,విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ,మూడవ ముద్రణ ,2015